



అప్పుడెవచ్చి ఆగిన మెయిలు మూడో తరగతి పెట్టెచుట్టూ ముసిరారు ప్రయాణికులు. అవధానిగారు అతిప్రయాసతో గుంపును త్రోసుకుంటూ గుంపులోంచి జొరపడి యెక్కి చేతిసంచితో కిటికీ వార కూలబడ్డారు. పైపంచతో చెమట వత్తుకుంటూ, యింకా పెట్టెలో కెక్కడానికి సఫలీకృతులు కాలేని వారి అవస చూస్తూ ప్లాట్‌ఫారం మీద తిరిగే జనాన్ని చూస్తూ, యింకా యీ వరకంతో ఆరేడుగంటలు ఎలాగడపాలా అన్న చింతతో ఉన్న అవధానిగారికి 'మాష్టారు' అన్న పిలుపు వినిపించి అటుతిరిగారు ఎవరిటూటూ, బూటులో ఉన్న యువకుని వంక ఒక్కక్షణం చూసి తనని గాదన్నట్టు చూపు మరల్చు కున్నాడు.

"మాష్టారూ!" మళ్ళీపిల్చాడతను.

"నన్నా, బాబూ!"

"అవును. నన్ను గుర్తు పట్టలేదా అండి!"

"ఎక్కడో చూసినట్టుంది కాని, గుర్తు రావడం లేదు నాయనా!" కళ్ళజోడు సవరించుకుని నిశితంగా చూస్తూ యిబ్బందిగా అన్నారు.

"నేనండి, మీశిష్యుణ్ణి కామేశాన్ని. గుర్తురాలేదా!"

"నువ్వా, కామేశానివా? కాకినాడలో చదువుకున్నావుకదూ!" ఆశ్చర్యానందాలతో మాష్టరి కళ్ళు మెరిశాయి.

"అవునండి ఆకామేశాన్నే. మరచిపోయారనుకున్నాను. ఎన్నాళ్ళయిందో చూసి! నేనుమారిపోయుండవచ్చుగాని, మీరేం మారలేదు. ... యిలా యెక్కడికి వెడుతున్నారో?" ప్రశ్నలు కురిపించాడు కామేశం.

"మాఅమ్మాయియింటికి వచ్చాను మళ్ళీ విజయనగరం వెడుతున్నాను. అయితే నీవెక్కడ ఉన్నావు? ఏం చేస్తున్నావు?ఏం ఉద్యోగం?"

కామేశం అతని ఉద్యోగం చెప్పినపుడు మాష్టారికి దిగ్భ్రమకలిగినట్టయింది. చెప్పలేని భావాలు ఎన్నో ఒక్కసారిగా కలిగి తత్తరపాటు కలిగింది. మొదట నమ్మలేక

రించినా తర్వాతతడబాటు అణుచుకుంటూ

"అలాగా! చాలసంతోషం బాబూ,ఇంత డివాయినందుకు! నిన్నింత ఉచ్ఛస్థితిలో చూసినందుకు చాలసంతోషం, నాయనా!"

మాష్టారి తడబాటు చూసి కామేశం చిన్నగా నవ్వుకున్నాడు.

"రండి,మేష్టారూ, ఇక్కడ మరీ రద్దీగా వున్నట్టుంది. మా కంపార్టుమెంటులోకి రండి. అక్కడ విశ్రాంతిగా కూర్చుందురు గాని!"

"వద్దులే బాబూ, ఇది నాకలవాటే, క్రొత్తేం లేదు. టికెట్ అదీ కొనుక్కున్నాను. మళ్ళామార్చడం ఇబ్బంది. ఎంతసేపు! సాకాస్తసేపు కళ్ళుమూసుకుంటే సరిపోతుంది.!"మొహమాటపడుతూ అన్నారు.

"అసంగతంతా నాకు వదిలి పెట్టండి, ముందుమీరు దిగిరండి, ఇక్కడ మీరు కూర్చోలేరు. పదండి, పైగా ఇన్నాళ్ళకి కల్సుకున్నాం, కాసేపు మాట్లాడుకోవచ్చు" అంటూ బలవంత పెట్టి దింపి ప్రక్కనున్న డవాలా బంట్రోతుతో ఏదో చెప్పి పంపించాడుకామేశం. మొకమాటపడుతూనే దిగి అతన్ననుసరించారు అవధానిగారు.

ఎన్నడూ ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంట ఎక్కని మేష్టారు ఆసుఖాన్ని తనివితీరా అనుభవించారు. కొన్నినిమిషాలు. అంతకన్నా ఆయన ఆలోచనల్లోఎక్కువగా నిండింది కామేశం అదృష్టం. ఇంకా ఇంకా నమ్మలేనట్టు ఆశ్చర్యం ఆయన మొగంమీదనే స్పష్టంగా కనబడ్తోంది. అది గమనించినట్లు కామేశం అన్నాడు·

"అయితే,మాష్టారూ! ఇంకా మీకను మానంగానే వుందా!నాలాంటి మొద్దబ్బాయిల్లో ఏపరిక్షా మొదటిసారి పాస్ కానివాడు, ఈరోజు ఇంత ఉన్నత పదవి యెలాపొందాడా అని"

పట్టుపడ్డ దొంగలా తడబడ్తూ "అదేమిటోయి, ఏదోచిన్నప్పుడు కొంచెం అజాగ్రత్తగా వుండేవాడివని ఎప్పుడూ అలాగే వుంటావా? నువ్వింత వాడవయినందుకు చాలగర్వంగాఉందోయ్. నాశిష్యులు మీరు పెద్దచదువులు చదివి పెద్ద హోదాల్లో వుండడం, నన్నింకా ఇలా గుర్తుంచుకుని అప్పటి మన సంభంధాన్ని మన్నించడం, ఇదంతా నాకెంత సంతోష కారణం చూడు......అది సరేగాని పెళ్ళయిందా, పిల్లలా?" మాట మార్చారు అవధానిగారు.

"పెళ్ళయి అప్పుడే ఒకబ్బాయి అమాయి! అయితే మీ అబ్బాయి రామం ఎక్కడున్నాడు? ఏంచేస్తున్నాడు?"

అవధానిగారి మొహం వివర్ణమయింది.

"రామం! ఇంకెక్కడి రామం నాయనా! అప్పుడేపోయి అయిదేళ్ళు అవుతూంది. రామమేవుంటే ఈ వాడు ఇలా దిక్కులేకుండా ఒంటరిగా ఇలా ఈ ముసలితనంలో అవస్థ పడతాను?"

"అదేమిటి రామంపోయాడా?".

"అవును నాయనా! మహమ్మారి కలరా నానుంచి తీసుకుపోయింది. చేతికందిన కొడుకుని, ఒక్కగానొక్కణ్ణి! నాతలకొరివి పెట్టవలసిన వాడిని తీసుకు పోయింది. వాడికి నేనే కొరివి పెట్టవలసి రావడం నాదౌర్భాగ్యం. ఆవిడ అదృష్టవంతురాలు. ఈభాధలన్నీ నన్ను పడమని నాఖర్మానికి నన్నొదిలి ముందే దాటిపోయింది. ఒక్క కూతురు వున్న పరాయిదే కదా! పాపం అక్కడికీఅది 'కూతురుగూడ చచ్చిపోయిందనుకున్నారా, నాదగ్గిరవచ్చి వుండకూడదా?' అని బలవంతం చేస్తుందిగాని ఎలావుండలను? ఎన్నాళ్ళ కూతురియింట్లోగ కూర్చోడం? ఇంకాకాలు చేయి ఆడుతూండగాఒకరిపం చని ఎందుకుజేరడం అని ఏదో పదిరోజులుండి వచ్చేస్తుంటాను...... ఏదో, ఆ ఉన్న స్వంత కొంపలో, ఓపికవున్న రోజున వండుకుంటూ లేనిరోజున పస్తుంటూ, ఆపెన్షన్ రాళ్ళతో జీవితంవెళ్ళదీస్తూ, ఆరోజు ఎప్పుడు వస్తుందా అని చూస్తున్నాను!"

"పాపం, మీకీపెద్ద వయస్సులో రాకూడని కష్టమే వచ్చింది" "ఏం చేస్తాం, ఎలాంటివాడికైనా ఖర్మ అనుభవించక తప్పదు!"

"మేష్టారూ, మీరువైజాగ్‌తో దిగి నాదగ్గర నాలుగురోజులుండాలి. కాదనకండి మీరు తప్పకుండా వచ్చి నా ఆతిథ్యం స్వీకరించి, మమ్మల్ని దీవించి మరీ వెళ్ళాలి!"

"అబ్బే, అంత మాటనకు, ఇంత పెద్ద హోదావుండి, చిన్న నాటిగురువుపట్ల ఇంత ఆదరాభిమానాలు చూపుతున్నావు, అంతే చాలు. మీరంతా పదికాలాలపాటు చల్లగా వుండడమే నాకు కావాలి ఏమనుకోకు, మరోసారి ఎప్పుడైనా వస్తానే"

"మొగమాటపడకండి మేష్టారూ! మీకే ఇబ్బంది జరుగదు. మీయిల్లే అనుకోండి. ఇన్నాళ్ళకి కనబడ్డారు, మిమ్మల్నెలా వదలను? మీకోసంకాదు, ఇది నా ఆనందంకోసం. మీరు రాక తప్పదు"

అవధానిగారిమొహం ఆనందంతో వెలిగింది. కామేశం ఆదరం అభిమానం ఆయన్ని వశం చేసుకున్నాయి.

పోర్టికోలో కారు దిగగానే "రండి మేష్టారూ!" అంటూ ఆదరంగా లోపలికి పిల్చుకెళ్ళాడు కామేశం. పెద్ద ఆధునాతనమైన బంగళా. చూట్టూ విశాలమైన ఆవరణ గేటుకి బంగళాకి మధ్య రోడ్డుకి రెండువైపులా చక్కని పూలతోట. ఆవైభవాన్నంతనీ చూస్తూ లోపలికి అడుగు పెట్టారు. పెద్దహాలు. ఖరీదయిన తివాచి నిగనిగలాడే సోపాసెట్టు, గుమ్మాలకి అందమైన తెరలు, గోడల్ని చక్కని దృష్యాలు, పూలవాజీలు, అన్నీ పొందికగా అమర్చి ఉన్నాయి.

"లీలా! ఈయన అవధానిగారని నా చిన్ననాటి గురువుగారు. రైల్లో కలిపిస్తే మనింటికి ఆహ్వానించాను" అంటూ భార్యని పరిచయం చేశాడు కామేశం.

లీల వినయంగా నమస్కరించింది.

"లీలా ముందు కాఫీ పంపించు...ఆ చేత్తో ఏదయినా ఫలహారం కూడ చేయించు ఉదయం అనగా ఎప్పుడో భోంచేశారు మేష్టారు.. .... మాష్టారు గారికి గెస్టురూము సర్దించు"... కామేశం భార్యకి పురమాయించాడు.

అవధానిగారికోసం ఓగది కేటాయించారు. ఆయన సదుపాయాలు భార్యాభర్తలిద్దరూ స్వయంగా చూశారు. ఆయన కేలోటురాకుండా చూడాల్సిన బాధ్యత భార్యకే అప్పగించాడు కామేశం.




ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి.



పిటో కంపెనీ, మద్రాసు 1

R 22 TG



అమర్‌కోస్

(రిజిస్టర్డు)

స్వచ్ఛమైన గ్లూకోస్ పొడి. శీతల పానీయాలలో కలిపి త్రాగండి.

పంచదారకు బదులుగా అమర్ కోస్ వాడి చూడండి ఎంత వ్యత్యాసముంటుందో మీకే తెలుస్తుంది. అదనపు పుష్టి నిస్తుంది. యువకులకు, ముసలివాళ్లకు కూడా మంచిది, జబ్బుపడి లేచిన తర్వాత, ఆరోగ్యంగా వున్నప్పుడుకూడా వాడితే మంచిది. చాలా ఆదాయకరమైనదికూడా.

అమర్‌చంద్ శోభాచంద్

మద్రాసు-1.



SP-AS-11


# పడగనీడ

రాత్రి భోజనాల దగ్గర కామేశం దంపతులు బలవంతంచేసి అవధానిగారి మొహమాటాన్ని వెనక్కి నెట్టించారు. అయింటిని, అయింటి పొందికని, ఆదంపతులని, వాళ్లపిల్లల్ని, వాళ్ల భోగభాగ్యాల్ని వారు తనపట్ల చూపుతున్న ఆదరాభిమానాలని చూసి అవధానిగారు తబ్బిబ్బు అయిపోయారు.

భోజనం చేస్తూ మాటలసందర్భంలో కామేశం అన్నాడు.—

"మాష్టారూ, మీ సూర్యం యిక్కడే వున్నాడు తెలుసా?"

"సూర్యం!.... సూర్యం అంటే నీక్లాస్ మేట్ అతనే కాదూ!"

"ఆ.. ఆ .. అతనే, మీ అనుంగు శిష్యుడే!" అదోలా నవ్వాడు.

"యిక్కడే వున్నాడా? ఏం చేస్తున్నాడు?

"నా ఆఫీసులోనే గుమస్తా"

"గుమాస్తానా? ! ...... అంత బ్రిలియంట్ స్టూడెంట్!" అప్రయత్నంగా మాష్టారి నోటివెంట అపనమ్మకం, నిరాశ లాంటి అనుభూతులు మిళితమయి వినిపించాయి.

కామేశం నుదురు చిట్లించాడు.

"అదేమిటోయి కామేశం, సూర్యం యెందుకలా అయ్యాడు? పైకి చదవలేదా? ఎంతవరకు చదివాడు?" ఆత్రుతగా ప్రశ్నించారు.

"ఏమో. అవన్నీనాకు తెలియవండి, యింటర్‌లోనేచదువుమానేసినట్టున్నాడు .." ముభావంగా అన్నాడు కామేశం.

"అయ్యో,పాపం! ఎంతో తెలివైనవాడు పైకివస్తాడనుకునే వాడిని, యిలా అయ్యాడా చివరికి!" మేష్టారు ఆవేదనగా నిస్పృహగా అన్నారు. "అయితే, ఎప్పుడైన యిక్కడికి వస్తుంటాడా? అతని యిల్లెక్కడో నీకు తెలుసా?" కుతూహలంగా ప్రశ్నించారు.

'అతనియిల్లు నాకెందుకు తెలుస్తుంది చెప్పండి! ఎప్పుడయినా, ఆఫీసుపనిమీద అతనే యిక్కడికి వస్తుంటాడు" ముభావంగా అన్నాడు కామేశం.

కామేశం ముభావత చూశాక చటుక్కున గుర్తువచ్చింది మాష్టారికి. కామేశం ఉన్నతోద్యోగి అని, సూర్యం అతనికి చాల క్రిందగుమస్తా అని! యింక ఆవిషయమేం అడక్కుండా మాట మార్చేశారు.

ఆరాత్రి మెత్తని పరుపు మీద చల్లని గాలివీచే ఫేన్‌క్రింద పడుకుని ఏనాడూ అంతటి అదృష్టానికి నోచుకోని మాష్టారు అదమర్చి నిద్రపోవలసింది పోయి, కంటికి కునుకురాక, మెదడంతా ఆలోచనలతో గజిబిజి అయి మదన పడ్డాడు.

కామేశం పెద్ద ఉన్నతోద్యోగి! సూర్యం అతనిక్రింద గుమాస్తా! ఆయన అంచనాలు యెంత ఘోరంగా తారుమారయ్యాయి? కామేశం యెంత అల్లరి చిల్లరగా తిరిగేవాడు! ఎప్పుడూ చదువులో అందరికంటే వెనకే! అల్లరిలో మొట్టమొదట! తనచేత చీవాట్లు తినని రోజువుందా? ఏ పేపర్లోనూ పదిమార్కులు రాకపోయినా ఏదో పేరుమోసిన జడ్జిగారబ్బాయని చూసి చూడనట్టు పైకినెట్టేవారు కాని స్వతహాగా ఏ పరిక్షా ప్యాస్‌గలేదు ఆడపిల్లలను ఏడిపించడం, పేర్లుపెట్టడం, గోడలమీదరాయడం, మేష్టర్లని ఎగతాళి చెయ్యడం, ఎవరన్నా ఏమయినా అంటే

రౌడిమూకని వెనకేసుకొని అల్లరి-యిదే ధ్యాసతప్పించి చదువులేదు. మిగతా మేష్టర్లంతా విసుగుపుట్టి అతనికర్మానికి అతన్నీ వొదిలి ఊరుకున్నారు. ఆయనమాత్రం ఒకవిద్యార్థి అలా పాడవడం చూస్తూ ఊరుకోలేక కామేశాన్ని సంస్కరించ వూనుకున్నారు. కొన్నాళ్లు. "చూడు కామేశం, సూర్యాన్ని చూసి నేర్చుకో, బోగుపడేలక్షణాలుఅవి, 'మీనాన్నగారి పేరుప్రతిష్ఠలు చూడు, ఆయనపేరు చెడకుండా వుండాలన్నైనా కొంచెం చదువు. రోజుకో డ్రస్, నిగనిగలాడే బూట్లుకట్టుకుని స్టైలుగా తయారవడమేగాని, పొట్టచించినా అక్షరం ముక్కలేదు. నీలాంటివాడు నాక్లాసులో వుండడం నాకే



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైనచర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోసు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన విరునామాన్నూ, వెంటనే వ్రాసివంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1.25 పైలకు మాత్రము వి. పి. గా పంపగలము (వి పి ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI (A. W. P)
Post Box No 86, JULLUNDUR CITY.

# రు 10,000/- గెలుచుకోండి

## 144 రొక్కపు బహుమతులు !

# కాల్గేట్ బేబీ పౌడర్ ఫోటోగ్రాఫుల పోటీ !

మీకు 1½ ఏళ్ల లోపుగా లేక 1½ ఏళ్లనుండి 3 ఏళ్ల మధ్య వయస్సులో ఒక పాపాయి ఉందా? పాపాయిల ఫోటోలను యీ రెండు తరగతులలో దేనికైనా పంపండి. ప్రతి తరగతిలోను 72 రొక్కపు బహుమతులు యివ్వబడతాయి :

**రు. 1,000 మొదటి బహుమతి**


**రు. 500 రెండవ బహుమతి**

ఇంకా, 70 కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు. 50 !

ఎలా పాల్గొనాలి :

అది ఎంతో సులభము ! మీరు యిలా చేయండి—
ఒక ఫోటోగ్రాఫు మీ పాపాయిది పై తరగతిలో ఉండేది పంపాలి
ఒక అచ్చువేయబడిన రొక్కపు రసీదు— కాల్గేట్ బేబీ పౌడరు యొక్క లార్జ్ లేక జయంట్ సైజు డబ్బా కొన్నట్లు చూపే రసీదు
ఒక ఎంట్రీ కూపను—మీరు పౌడరు డబ్బా కొనే షాపులో లభిస్తోంది.

గెలుపొందుటకు ఎన్ని మంచి అవకాశములు ! నేడే పాల్గొనండి !




ముగింపు తేదీ : 30వ జూన్, 1966

# పడగనీడ

సిగ్గుచేటు, అవమానం !, యిలా అనేకవిధాల అతన్ని మంచిగా ఒకప్పుడు, రెచ్చగొట్టి పౌరుషం తెప్పించి మరొకప్పుడు, ప్రయత్నించారాయన కాని. ఫలితం శూన్యం. 'ఆ సూర్యం గాడికి నాకూ పోలికా! వాడొక పుస్తకాల పురుగు, నాకలా యిరవై నాలుగు గంటలూ బుర్ర పుస్తకాల్లో దూర్చి కూర్చోడం చేతకాదు. వాడికంటే గతిలేదు కాబట్టి చచ్చినట్లు రుబ్బుతాడు. నాకా అవసరం లేదు వాడిలా చదివితే వాడికంటే బాగానే వస్తాయి మార్కులు!" 'స్కూలికి కుళ్లుబట్టలు కంపు బట లు వేసుకు రావాలి గాబోలు. ఆ సూర్యం గాడిలాగ! కుళ్లు బట్టలు కట్టు కుంటే చదువొచ్చినట్లే గాబోలు! కాస్త బాగుంటే చూడలేక ఏడుస్తారు కుళ్లు వెధవలు, అలా నోటికొచ్చినట్లు మేష్టారికి వినిపించే టట్టు పరుషవాక్యాలు మాట్లాడేవాడు కామేశం యిక ఆతర్వాత మాష్టరుకూడ ఆశవదులుకుని అతన్ని గురించి పట్టించుకోడం మానేశారు ఒకవిధమైన ఏహ్యం, ఇద్దర్లోనూ ఒకరియెడ ఒకరికి పెరిగి గోడలా నిల్చింది కామేశాన్ని బాగుపరచ దల్చుకున్న అవధానిగారికి కలిగిన నిరాశ అప్పట్లో అతన్ని ద్వేషించేటట్టు చేసింది. తండ్రి ఆర్జించాడు గాబట్టి యెలాగో పొట్ట పోసుకుంటాడని అతని జోలికిపోవడం మానేసి అతని ఉనికే పట్టనట్టూర్చు కొనేవారు.

సూర్యం మొదటినుంచీ అతివినయ విధేయతలుగల, అతిచురుకైన విద్యార్థిగా మంచిపేరుతెచ్చుకున్నాడు తెలివి తేటలకి తోడు, కష్టపడి చదువుతాడు అందుకే అన్నిక్లాసుల్లోను అన్నిసబ్జక్టులలోనూ అతనే ఫస్టు. సూర్యం అంటే అవధాని గారికి ప్రత్యేకాభిమానం. ఆయన పాతికేళ్ల సర్వీసులోనూ అంతటి ఉత్తమ విద్యార్థిని ఎన్నడూ చూడలేదని అంటుండే వారు అతను గాలపైకివెళ్లి తనకిమంచిపేరు తెస్తాడని, అనేకం చెప్పినా వృధాపోదని.

యింటికి పిల్చుకుని శ్రద్ధగా పాఠాలు వేరే ప్రత్యేకంగా చెప్పేవారు సూర్యం స్కూలు ఫైనలు రాష్ట్రం మొత్తంమీద మొదటి వాడిగా పాసయినపుడు ఆయన ఆనందం వర్ణనాతీతం. అతను కాలేజి చదువుకి వెళ్తుంటే తనకి దూరమైపోతున్నాడని అలాంటి విద్యార్థి తనకింక దొరకడని ఏదో తెలియదని, ఆవేదనపడ్డాడు సూర్యం ఇంటర్ చదవడానికి వెళ్ళిన మరునటి యేడే మాష్టారు రిటైరై స్వంత వూరు విజయనగరం చేరుకున్నారు

తర్వాత వెళ్ళ యిన్నాళ్లకి యిద్దర్ని యిలా తన అంచనాలు తారుమారు అవగా చూసిన మేష్టారు ఆరాత్రి సరిగా నిద్ర పోలేక పోయారు సూర్యం యెందుకిలా అయ్యాడు? ఆయనకొడుకు, ఒక్కగా నొక్క కొడుకు ఆయన్ని దగాచేసివెళ్ళి పోయి నప్పటి లాగ ఆయన మనసు ఆందోళన చెందింది

'మూడురోజులు కామేశం దంపతుల బల వంతంమీద వుండిపోక తప్పలేదు మాష్టా రికి ఆయన అంత చిన్నచూపుచూసి, నిర్లక్ష్యం చేసిన కామేశం, ఆయనని ఎంతమాత్రం లెక్కచేయకుండా అమర్యాద చేసిన కామేశం యీ రోజు యింతలా మారిపోయి, గతం మరచి ఆయనని మర్యాదలో ముంచెత్తుతూంటే అవధాని గారికి బిడియంగా వుంది.

వచ్చిన రెండురోజులకి, కామేశానికి ఆ ప్రసక్తి యిష్టముండదని తెలిసీ "కామేశం సూర్యం యిక్కడో ఎక్కడో ఎవర్నైనా చూపించ మందూ!, ఎలాగో యిక్కడికి వచ్చాను. వున్నాడని తెలిసీ చూడకుండా వెళ్ళలేను. అతని ఇల్లు తెలిసిన బంట్రోతుని ఎవరి నైనా పంపిస్తే వెళ్లొస్తాను" అన్నారు మేష్టారు కి సూర్యాన్ని చూడాలన్న కాంక్ష ఆయనలో మరీ ప్రబలింది

"మీరు వెళ్ళేదేమిటి మాష్టారు కబురు పెడ్తే వాడే వస్తాడు!" నిర్లక్ష్యంగా అన్నాడు కామేశం

కబురువెళ్ళిన అరగంటకి రెక్కలు గట్టుకు నిలబడ్డ కామేశాన్ని చూస్తునే మాష్టారు ఆనందంతో ఎదురెళ్ళి "సూర్యం గుర్తున్నానా? ఎన్నాళ్ళకి చూశాను!!" అంటూ ఆప్యాయంగా కౌగలించు కున్నంత పని చేశారు.

"మేష్టారు, మీరా! యిక్కడికెలా వచ్చారు"? ఆశ్చర్యపోయాడు సూర్యం. "మనకామేశం రైల్లో కనిపించి బల వంతంపెట్టి తీసుకువచ్చాడు ఏదో యీ విధంగా నిన్ను చూడ్డం జరిగింది ఎంత మారిపోయావు? యిదివరకటిపోలికలేలేవు!.. ఏమిటి ఈఉద్యోగంలో చేరావు? పైకి చదవలేదా?" ప్రశ్నలు కురిపిస్తూ ఆప్యా యంగా అతని చేయి వదలకుండా పట్టు కున్నారు.

ఏదో చెప్పబోతున్న సూర్యం కామేశం రాకతో బెదిరిపోతూ నిల్చున్నాడు

"చూశారా మాష్టారూ, మీ ముద్దుల శిష్యుణ్ణి!"

"చూశాన్రాయనా నీధర్మమాఅని!యిన్నా ళ్లకి కల్సుకున్నాం సూర్యం చాలా మారి పోయాడుగదోయ్! గుర్తుపట్టలేనంత మారి పోయాడు! ముప్ఫైఏళ్ళవాడు ఏభయ్యేళ్ల వాడిలాగ కనబడుతున్నాడు గదూ!"

కామేశం మొగం చిట్లించి సూర్యాన్ని ఉద్దే శిస్తూ "ఆ. నిన్నటి డ్రాఫ్టు పూర్తి అయిందా? యివాళ తప్పకుండా వెళ్ళాలి"

సూర్యం మొగం పాలిపోయింది

"లేదుసార్, యింకా డాటా పూర్తిగా నాకందలేదు" నసుగుతూ భయం భయంగా అన్నాడు.

"అందలేదు! ఎందుకందుతుంది! చేతులు కాళ్ళు ముడుచుకు కూర్చుంటే అన్నీ వాటంతట అవి మీ వళ్లోకివస్తాయా? నిన్ననగా చెప్పాను నాయెదట తలాడించి అవతల నిద్రపోతేసరి! యిదేం ఆఫీసు సనా, మంటేసినా, మీ యిష్టం వచ్చినట్టు ఆడుతూ పాడుతూ చేయడానికి!" కఠినంగా అన్నాడు కామేశం

"యింకోగంటలో పూర్తి చేస్తానండి! రాత్రి పదిగంటలదాకా అక్కడేవున్నాను, యీ ఉదయం ఎనిమిదిగంటలకే అక్కడికి వెళ్ళి ఆరంభించాను అయినా చాల వుందండి. అవలేదు." వినయంగా నెమ్మదిగా చెప్పకోబోయాడు సూర్యం.

"మీరెన్ని గంటలు పనిచేశారో,ఎప్పుడు పడుకున్నారో అదంతా నాకనవసరం, నాక్కా క్కావలసిందిపని. ఇంకో గంటలో ఆ కాగి తాలు నాటేబిలు మీద వుండాలి." ఆజ్ఞా పించాడు కామేశం

ఆతనిమాటలింకా పూర్తికాకముందే కామేశానికి నమస్కారంపెట్టి మాష్టారివైపు బింకగా చూచి తలవంచుకు గబగబ వెళి పోయాడు సూర్యం

"స్నానం ఫలహారం అయిందా మేష్టారూ" మర్యాదగా నవ్వుతూ అడిగాడు కామేశం

కళ్ళెదుట జరుగుతున్నదంతా ఏదోకలలో నున్నట్లు ఖిన్నుడై చూస్తున్న అవధాని గారుఎలాగో తేరుకోనిముక్తసంగా తల ఊపారు మాష్టారిమొహం చూసి కామేశం కళ్లలో ఒకచిన్న నవ్వు తొంగిచూసింది.

'ఏమిటి మాష్టారు అలా చూస్తు న్నారు ఒకనాడంత తెలివైనవాడు, కష్ట పడి చదివేసూర్యం యీ రోజిలా పని చెయ్యడం లేదని చివాట్లు తింటున్నాడని ఆశ్చర్యపోతూన్నారా? వాడిప్పుడు ఉత్త పనిదొంగ ఏదోచిన్నప్పుడు నూటికి నూరు మార్కులు కొట్టాడన్న గొప్పతప్పిస్తే యిప్పుడసలు కాగితంముట్టడు నాలుగులైన్లు రాస్తే నూరుతప్పులు ఏదన్నా • అంటే తొంబై వంకలుచెప్తాడు!"

విషణ్ణుడై చూశారు మాష్టారు.

* * *

"లీలా, మేష్టారిని మనదగ్గరే వుంచేసు కుందాం పాపం, ఆయన యీ వృద్ధా ప్యంలో, చెయ్యికాల్చుకుని వంటరిగా నానా అవస్థలు పడుతున్నారు యిక్కడే మనతో పాటు ఉండిపోతే ఆయనికి ఈవయస్సులో కాస్త సుఖంగావుంటుంది." ఆరోజు మధ్యాహ్నం భోజనాలదగ్గరఅన్నాడు కామేశం.

"అలాగే, దానికేముంది! ఆయనకి వేరే చేసేదేముంది? ఆయన మనకేం బరువు? తప్పకుండా వుండిపొండి మేష్టారు!" లీల మనస్ఫూర్తిగా అంది.

ఏ కేశ అలంకరణ ఎట్టిదైనా...




ఒత్తుగా, నిగనిగలాడు అందమైన నిడుపాటి శిరోజాలు మీకు ముఖ్య అవసరం

కేశవర్ధిని

అందమైన కేశములను సమృద్ధిగా పెంచి, చక్కని అలంకరణకు సహాయపడుతుంది




కేశవర్ధిని ప్రొడక్ట్స్, మద్రాసు—14



హమామ్ వల్ల తాజాగాను కాంతిగాను వుండండి




వాడకములో చాలా రోజులు వచ్చే టాయిలెట్ సబ్బు

హమామ్‌తో రుద్దుకొని ప్రతి దినము స్నానము చెయ్యండి. హమామ్ మీ శరీరమును శుభ్రపరచుటయే గాక, దానికి కాంతినిచ్చి, హాయిని గొల్పును. ప్రతిరోజూ హమామ్ వాడండి...ఈ సబ్బు మాత్రమే వాడకానికి చాలా రోజులువస్తుంది.

టాటా ఉత్పత్తి

CMTH-3 te

# పడగనీడ

ఆ ప్రసంగం అర్థమే కానట్టు అయో మయంగా యిద్దరివంకా చూసి ఖంగారుగా "అదేమిటోయ్! అదేమిటి నేనెలా వుండి పోతాను కామేశం! ఏదోనాలుగురోజు లుంటే బాగుంటుందికాని, ఎప్పుడూ యిక్కడే వుండమంటారేమిటి? నన్ను అనవసరంగా మొహమాటంలో పెట్టకు. నేను/ రేపొద్దున వెళ్లిపోవడానికి నిశ్చయిం చాను నాకింక అడ్డు చెప్పకు" అన్నారు అవధానిగారు.

"మేష్టారు, నామాటవినండి మిమ్మల్ని యింట్లో వుంచుకొనే యోగ్యతనాకులేదా! మీరుండడంవల్ల మాకెంతమాత్రం కష్టం లేదు. బరువుకాదు యింతలో మాసిరి సంపదలు ఏమీ తరిగిపోవు ... మీరేం సంకోచించవద్దు............"

"అదికాదు కామేశం! నువ్వు నాలాంట వాళ్లని పదిమందిని పోషించ గలవాడివి గావచ్చు అయితే మాత్రం నేనెలా వుండి పోయను శాశ్వతంగా యిక్కడ! నువ్వు ఏదో అభిమానంకొద్దీ వుండమంటే మాత్రం వుండడం నాకేమన్నా బాగుంటుందా?"

"ఏం ఎందుకు బాగుండదు? మీకొడుకు యింట్లో వుండరా? అలాగే నన్నుమీ రామం అనుకోండి"

మేష్టారికళ్లు చెమర్చాయి "అంతమాట న్నావు, చాలు నాయనా! కాని మరి బలవంత పెట్టకు ఏదీ దేముడి కృపవల్ల యింకా కాళ్లూచేయి ఆడుతూంది, యింకాకొరిమీద ఆధారపడడం నాకిష్టంలేదు ఏదో యీ చివరిరోజులు స్వంత ఇంట్లోనే వెళ్ల దీస్తాను."

"మీరు మామీద ఆధారపడ్డానికి ఏముంది? మేము మీకు ప్రత్యేకంగా చేసేదేముంది, అన్నింటికి నౌకర్లువున్నారు. మీరు వెళ్లి పోతానంటే నాకు చాల కష్టం కలుగుతుంది. ఆమాత్రం నాలాంటి వాడు మీకు చెయ్యగూడదా?"

"ఉండిపోండి మేష్టారు! పిల్లలుకూడా

(46 వ పేజీ చూడండి,

తాతగారూ, తాతగారు అంటూ మీచేత కథలు అవి చెప్పించుకుంటున్నారు. మాకు మాత్రం పెద్దదిక్కు ఎవరున్నారు, మా కిబ్బంది అని ఎంతమాత్రం సందేహించ కండి" లీలకూడ బలవంతంపెట్టింది.

"ఏమిటి కామేశం, ఏదో ఒకరోజు వుండిపోదామని వచ్చినవాణ్ణి యిలాబలవంతం పెట్టడం ఏమన్నా బాగుందా?"

"తప్పేముంది మేష్టారు! యీ వృద్ధాప్యంలో చీకు,చింతా లేకుండా రోజులు గడపండి, యింకమీరు నామాటకాదనడానికి వీలు లేదు."

ఏదో యింకా అనబోతున్న మేష్టారికి మాట్లాడ్డానికి అవకాశ మివ్వకుండా వెళ్లిపోయాడు కామేశం.

* * *

ఉదయమేలేచి కాలకృత్యాలు పూర్తి చేసుకుని. జపం ముగించి, కాఫీ ఫలహారాలు చేస్తారు అవధానిగారు. కాసేపు కామేశం పిల్లల్తో ఆడుకుని, తోటలోతిరిగి తోట మాలికి సలహాలిస్తూ, చదువుకుంటూ, పన్నెండు గంటలవరకు కాలక్షేపంచేసి, భోజనంచేసి, విశ్రాంతి తీసుకునిలేచి, కాఫీ త్రాగి, సాయంకాలం పిల్లలు స్కూలినించి తిరిగిరాగానే వాళ్ల కబుర్లువింటూ, వాళ్లకి కథలు చెప్తూ కాసేపుగడిపి, ఓఅరగంట అలా షికారువెళ్లి, ఆఫీసునించి

## పడగనీడ

(34వ పేజీ తరువాయి)

యింటికి వచ్చిన కామేశంతో కాసేపు మాట్లాడి, భోంచేసి, ఏదో పుస్తకం చదువుతూ నిద్రపోవడం — అవధానిగారి దినచర్య.

ఆయనకి ఆవయసులో వేళపట్టున శుభ్రమైన తిండితినడం, మనుషులు లేని కొరత,ఆ ముద్దుముచ్చట్లు కామేశం పిల్లల ద్వార తీరడం, రామంలేనిలోటు కామేశం తీర్చడం అంతా బాగానేవుంది. చీకు చింతా లేకుండా వెళ్లిపోగసాగాయి రోజులు. లీల, కామేశం కురిపిస్తున్న ఆదరాభిమానాలతో దీనికి లోటులేకుండా సుఖంగాఉన్నా, మేష్టారి మనసు అప్పుడప్పుడు ఎంతో బాధపడేది. దానికి కారణం సూర్యం !

సూర్యాన్ని చూసినప్పుడల్లా అవధానిగారి హృదయం ఆవేదనతో కుమిలిపోయేది. దైన్యంగా, నీర్సంగా, అలసటతోకూడిన ఆ మొహం చూసినప్పుడల్లా ఆయన హృదయం ద్రవించేది. ఎలాంటివాడు యెలా అయిపోయాడు ? సూర్యంతో మాట్లాడడానికే అవకాశం చిక్కలేదు మేష్టారికి. వచ్చిన నెలరోజులలోనూ ఎంతలేదన్నా అయిదారుసార్లు సూర్యం యింటికి వచ్చాడు. కామేశం యింకా లోపలఉండగా అతను చూసి అవధానిగారు గబగబ గదిలోంచివచ్చి, ఆరాటంగా ఏవో ప్రశ్నలు వేసేలోపలే, కామేశం వచ్చేసేవాడు. చెప్పినపని చేయలేదనో, తప్పులు చేశాడనో, దేనికోదానికి తలవాచేట్లు చివాట్లుపెట్టి పంపేవాడు. ఖిన్నుడై తలవంచుకువెళ్లే సూర్యాన్ని చూసి అవధానిగారి మనసు క్షోభించేది.

నిజంగా సూర్యం పనిచెయ్యకా, చేతగాదా లేక కామేశం ఊరికినే కేకలు వేస్తున్నాడా? ఏది తెలిసేదికాదు. ఏమయినా అంత కఠినంగా, నిర్దయగా, అతనూ మనిషే, అవమానిస్తే బాధపడే హృదయం అతనికీ వుంటుందన్నమాట మరచి, తన క్రింద గుమస్తా అయినంతమాత్రాన అంత అధికారం చెలాయించడం, అంత కఠినంగా మందలించడం అవసరమేమో అనిపించి కామేశంమీద ఏహ్యం కలిగేదీ ఆక్షణంలో.

కాని, ఆయనమీద, తోటివాళ్లమీద, ఆఖరికి నౌకర్లమీద కనపరిచే మంచి, మర్యాదచూసే , సూర్యంమీద ఆదొక్కడంతటికీ కారణం సూర్యంలో లోపమేమో, ఆఫీసరుగా తబాధ్యత అతను నెరవేరుస్తున్నాడేమో, కామేశాన్ని అనుమానించడం సరిగాదేమో అనిపించేది మరిక్షణం.

ఏమైనా చిన్ననాటి సహవాసం గదా, అంత మరీ కఠినంగా మందలించకుండా, చనువుగా, అభిమానంగా చెప్పకూడదా అనిపించేది. యింతకి తనిక్కడికి రాకపోయింటే, కామేశం ఇంట్లో మకాం పెట్టకుండా వుంటే, సూర్యం అనుభవిస్తున్నపాట్లు చూడక్కరలేక పోయేదేమో ! సూర్యం గురించిన బెంగ ఆయనలో రోజురోజుకి యెక్కువ కాసాగింది !

"నమస్కారం మేష్టారు!" బీచిలో వంటరిగా పరధ్యానంగా కూర్చున్న అవధానిగారు సూర్యం పలకరింపు విని సంతోషంతో పొంగిపోయారు.

"రా, రా, సూర్యం! యిలా వంటరిగ కలుసుకు మాట్లాడాలని ఎన్నాళ్లనించో అనుకుంటున్నాను ! వీలే కుదరడంలేదు కూర్చో!" ఆప్యాయంగా చెయ్యిపట్టుకుని ప్రక్కన కూర్చో పెట్టుకున్నారు.

"ఏమిటి సూర్యం! యిలా అం



# పడగనీడ

పోయావు? నువ్వెంతో పైకి వెళ్తావను కునేవాడిని యిలా కామేశం క్రింద గుమస్తాగా చూస్తానని ఎన్నడూ అనుకోలేదు." బాధనంతవీ వెళ్ళగ్రక్కారు అవధానిగారు.

"ఏమిటీ మేష్టారు, మనం అనుకున్నవి అనుకున్నట్లుగా జరిగితే యీ ప్రపంచం యిలా ఎందుకుంటుంది? నోట్లో అక్షరం ముక్కలేని కామేశం కలక్టరవగాలేనిది, నేను గుమస్తానవడంలో ఆశ్చర్యమేముంది?" జీవంలేని నవ్వు నవ్వాడు సూర్యం.

"అదే నన్ను భాదిస్తున్నది! యింతకీ నువ్వు చదువెందుకు మానావు?"

"ఏం చెయ్యడం మాష్టారూ? మా యింటి సంగతి మీకు తెలుసుగదా! మా నాన్నగారి జీతంమీదనే ఆధారం, అలాగే పదీ రోజులు నెట్టుకొచ్చేవాళ్ళం. నాన్న గారు ఎన్నికష్టాలు పడయినా నన్ను పెద్ద చదువులు చదివించి, పెద్ద ఉద్యోగస్తుని చెయ్యాలని ఆరాటపడేవారు బ్రతికివుంటే సాధించేవారేమో! నా దురదృష్టం కొద్ది నేను యింటర్ రెండో సంవత్సరం చదువు తుండగానే గుండెపోటువచ్చి సంసారభారం నామీద మోపి వెళ్ళిపోయారు. యిద్దరు చెల్లెళ్ళు, తమ్ముడు, తల్లి, విధవక్క గారు యింతమందిని పోషించాలి ఏం చెయ్యను? చదువుదామని అభిలాషవున్నా రోజులు గడిచే దెలాగా? యింటర్ పాస్ కాగానే అతికష్టంమీద, అతిప్రయాసతో యీ ఉద్యోగం సంపాదించుకున్నాను. ఇంటిలో ఒక భాగం అద్దెకిచ్చి ఆ డబ్బుతో నా జీతంతో, మా అక్కయ్య చుట్టు ప్రక్కల చిన్నపిల్లలకి ట్యూషన్‌చెప్పి సంపాదించే ఆ కొద్దిపాటి డబ్బుతో యెలాగో రోజులు వెళ్ళదీస్తున్నాను. యిప్పుడు చదువుకుంటున్న తమ్ముడు, పెళ్ళికావల్సిన చెల్లెలేగాక, నా భార్య, ఒక అబ్బాయి, రేపో మాపో యింకో పసికందు...యిదీ నా సంసార పరిస్థితి మేష్టారూ!...ఏం చెయ్య మంటారు? ఒక్క తెలివితేటలుంటేసరా అదృష్టముండాలి....అదృష్టం దేనికైనా నాన్నాలుఫైనలు ఒక్కసారి ఫేలయ్యి యింటర్, బి. ఏ పార్టులవారీగా ప్యాసై అయిన కామేశాన్ని అదృష్టం వరించింది గాబట్టి అతను అలా పైకెళ్ళాడు!"

"అంతే అదృష్టం బాగుండబట్టి ఐ. ఎ. ఎస్. కి కట్టి సెలక్టుఅయి నాలుగేళ్ళలో కలక్టరయి కూర్చున్నాడు"

"అయితే సూర్యం నేనొకటి అడుగుతాను ఏమనుకోకుండా చెప్పు నిన్నెందుకు కామేశం అస్తమానం అలా కేకలువేస్తాడు! నీకు నిజంగా యీపని చేతగాదనా! చెయ్య లేక పోతున్నావా!"

విషాదంగా నవ్వాడు సూర్యం. 'ఏం చెప్ప మంటారు మేష్టారూ! ఏణ్ణర్థం క్రితం వరకు చేసేది గుమస్తాపని అయినా సుఖంగా వుండేవాడిని. కనీసం ఆఫీసుగొడవలు నన్ను బాధించేదిగావు. యీ కామేశం వచ్చిన దగ్గర వించి నా బ్రతుకు దుర్భరమై పోయింది. వచ్చినవెంటనే చిన్ననాటి సహపాఠి గదా ఏదైన సహాయం పొందవచ్చని ఆశించి ఆనందంగా, అభిమానంగా చూడడానికి వెళ్ళాను. నన్నుచూసి మొహం చిట్లించి ముఖావంగా 'ఆహా. అలాగా' అంటూ ముభావంగా మాట్లాడాడు యిప్పు ఆ తర్వాత నన్ను ఎలాగే అలాగ ప్రతిదానికినీ తప్పుపట్టి ఏదోవంక ఎంచి అందర్లోనూ చిన్నపుచ్చావిల చూస్తాడు. ఏ ఆఫీసరూ, ఏ గుమస్తానీ కనీసం బంట్రోతునైన ఈవిధంగా కించపర్చరేమో! అసలేనైనా ఒక్కనాడేతప్ప మిగతా అందరితోనూ మామూలుగానే వుంటాడు. నన్నుమాత్రం ప్రత్యేకించి ఎన్నివిధాల బాధలు పెట్టాలో అన్నివిధాల పెడుతున్నాడు ఒక పూట శలవకోసం నానా అగచాట్లు పడాలి. ఒకసారి మా అబ్బాయికి ప్రాణంమీదకివస్తే డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళడానికి ఒకరోజు శలవు తీసుకుంటే ముందు పర్మిషన్ లేకుండా శలవు తీసికున్నానని నానాకంగారు చేసి ఆరోజుజీతం కోసేసాడు. క్రితం ఏడు నా భార్య ప్రసవించేరోజు ఆస్పత్రికి తీసుకెళ్ళ డానికి శలవు కావాలంటే వీల్లేదన్నాడు. నాకు శలవు వుందిగాబట్టి తప్పనిసరిగా కాఠితం మీద శలవుకోరి యిచ్చి వెళ్ళిపోయాను



ఎంబ్రోసియా వారి
డ్రింకాల్
పలురకముల పళ్లరసములతో తయారుచేయబడినది
ఎంబ్రోసియా
క్యానింగ్ ఎంటర్‌ప్రైసెస్,



రు. 6/-లకు చీర
అందమైన డిజైనులతో, రంగులలో మనోహరమైన నేతచీరలు ధర రు. 6/-
...క్ రకం రు. 12/-
...షల్ రకం రు 16/-
...టా స్పెషల్ రకం రు 20/- ఒకటే పార్శిల్ ద్వారా యెద్దైనా 2 లేకఎక్కు వచీరలు కొనినయెడల 5% రిబేట్ స్టాకు పరిమితం.
...డను ఇంగ్లీషులో వ్రాసి, మీఆర్డరు పంపండి
L D AHUJA & SONS (APTW)
Post Box No 1346, Delhi 6.




పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17



తెల్ల మచ్చలకు ఉచిత వైద్యము
శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "శ్వేత మోచన్" తెల్ల మచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.
BIHAR KUSTA KUTIR
(2) P O Lalbigha (Gaya)

అనుమతి లేకుండా, వద్దన్నా శలవు పెట్టు కున్నందుకు వార్నింగ్ యిస్తూ నా పర్సనల్ ఫైల్లో కెక్కించాడు. యిలా ఎన్నని చెప్ప డం! యితర సెక్షన్ల పనులు కూడ నాకు చెప్పి చేయలేదని తిడ్తాడు. కామేశంచేత చివాట్లు తినడం ఇష్టంలేక అక్కడికి అందరి కంటె ఎక్కువగా శ్రమిస్తాను అయినా తిట్లు తప్పవు. యీ బాధలన్నీ భరించలేక, వున్న స్వంత ఊరు, స్వంతయిల్లు కూడ వదలుకోడానికి యిష్టపడి బదిలీకోసం రెండుసార్లు బు ట్ట దా ఖ లు చేశాడు. ఇంక యీ ఉ ద్యో గ ం మానడం ఒక్కటే గతి ! యిది కా... ...కుని యీ సంసారం యీదడం యెలా ? అందుకే అన్నీ భరిస్తూ, పౌరుషం చంపుకుని బ్రతు కెలాగో యీడుస్తున్నాను. కామేశం తిట్లు మొదట్లో బాధపెట్టడం లేదు. నాలో చీము, నెత్తురు ఏనాడో హరించిపోయాయి అందుకే కామేశం నీడని యింకా యిలాగ బ్రతక గల్గుతున్నాను."

విషాదంగా, దైన్యంగా, నిరికించినట్టున్న శ్వాసతో సూర్యం చెప్పిన మాటలకి అవధాని గారి హృదయం కుమిలిపోయింది.

"ఎందుకంత కక్ష కామేశానికి? ఏం చేశావని నువ్వు?"

"ఎప్పుడో చిన్నప్పుడు పెంచుకున్న పగ, కక్ష యిలాతీర్చుకుంటున్నాడేమో! అంత కన్న కారణమేం కనపడదు నాకు, మీరు వచ్చిందగ్గరనుంచి, ఈ రెండునెలలనించి వాపట్ల మరీ క్రూరంగా ప్రవర్తిస్తున్నాడు, మేష్టారు!"

"నిజంగానా!" జాలిగా, ఆశ్చర్యంగా అడిగారు అవధానిగారు.

"అవును మేష్టారూ. యిదివరకటి కంటే యిప్పుడు మరీ తిట్లెక్కు వయాయి..... పోనిండి, రోజూవుండే గొడవే యిదంతా. బాధపడి ప్రయోజనం లేదుగాని పదండి. ఒక్కసారి మాయింటికి రండి. యిక్కడే దగ్గరే మహారాణిపేటలో"

"పద, ఎన్నాళ్లనించో వద్దామను కుంటున్నాను, వీలుపడిందికాదు. ఎప్పుడూ ఏదోసాకుతో కామేశం పంపకుండావున్నాడు' అవధానిగారు లేచినిలబడ్డారు.

"అయితే మేష్టారు, మీరేమిటి కామేశం దగ్గర యిన్నాళ్లుండి పోయారు? కామే శానికి మీమీద యింత గౌరవాభిమానాలు యెలా వచ్చాయి? మిమ్మల్ని గౌరవంగా చూస్తున్నాడా?" త్రోవలో అడిగాడు సూర్యం.

"అదేనోయి సూర్యం; యీ కామేశం


## కృష్ణయ్యర్ ఉపకార విద్యాలయం

మద్రాసు — 14

శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర యూనివర్శిటి మెట్రిక్, పి యు.సి., బి.ఏ. పరీక్షలకు ఆంధ్రులు ప్రైవేటుగా హాజరు కావచ్చును. పోస్టు ద్వారా ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. ఫీజులో కొంతభాగం ఎండోమెంటునుండి ఇవ్వటంవలన మీరు చెల్లించవలసిన ఫీజు చాల తక్కువగా నుండును. పుస్తకములు ఉచితముగా సరఫరా చేయబడును. వివరములకు 50 పైసలు మనియార్డరుద్వారా పంపండి. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.





మీ రూపే వేరుగా వుంటుంది



మలయ్ చందన సబ్బు ఘుమఘుమ మిమ్మ మైమరిపిస్తుంది మీ శరీర చర్మం నిగనిగ లాడుతూంటుంది. హాయినిచ్చేదాని సువాసన మరువలేరు మంచి శరీరచ్ఛాయకు మలయ్ చందన సబ్బును రోజూ వాడండి.

మలయ్ కాగితం విప్పినాసరే చందన సబ్బు సువాసన అలాగే వుంటుంది

కలకత్తా కెమికల్ ప్రాడక్ట్

IWT CC ML 3103

సంగతి నాకేం అర్థంకాకుండావుంది. నన్ను చూసింది మొదలు యెంతో అభిమానం కురిపించి వదలకుండా యింటికి తీసుకువచ్చాడు. యెంత చెప్పినా వినకుండా నన్ను వుండమని పదేపదే ప్రాధేయపడుతూ వుంచకున్నాడు. భార్యాభర్తలిద్దరూ యెంతో గౌరవాభిమానాలు చూపుతున్నారు. స్వంతకొడుకుకంటే యెక్కువ అభిమానిస్తున్నాడు. చిన్నప్పుడు యెన్నడూ గురువుగా నన్ను గౌరవించనివాడు యీనాడు నన్నలా అందలం యెక్కించి యింత ఆప్యాయత యెందుకు కనబరుస్తున్నాడో అర్థంకాకుండా వుంది. మళ్లానానుంచి ఏ ప్రయోజనమూ ఆశించినట్టు కనబడదు నావల్ల తనకే ఉపకారం లేదు. ఆఖరికి యింట్లోవుంటున్నానని పిల్లలకి చదువైనా చెప్పబోతే 'మీకెందుకు శ్రమమేష్టారూ, వాళ్లకి వారే ట్యూటరే వున్నాడని' అదికూడవద్దన్నాడు. నేనెంత పట్టుదలగా వెళ్లబోతానన్నా వదలడం లేదు. యీనడిమంత్రపుసిరి మరినాకెన్నాళ్లుంటుందో!'.

‘‘పోనీండి మేష్టారు, మీకీవృద్ధాప్యంలో ఆసరాకల్పించడానికే దేవుడు కామేశానికి యీ బుద్ధిపుట్టించాడేమో! . రండి,మేష్టారూ యిదే మాయిల్లు.'' అంటూ దారితీశాడు సూర్యం.

చిన్న డాబాయింట్లో, ఒకప్రక్క సందులోంచి వెనక భాగంలోకి నడిచారిద్దరూ. యింట్లో అడుగుపెట్టిన మేష్టారికి సూర్యం యింటి పరిస్థితి ఎంత హీనంగావుందో యెవరూ చెప్పనక్కరలేకుండానే బోధపడింది. ఇంట్లో అందరిని పిలిచి పరిచయం చేశాడు సూర్యం.

‘‘రాకరాక వచ్చారు మేష్టారు! యివాళ మా అతిథ్యం స్వీకరించి వెళ్లండి. కామేశం లాగ పంచభక్ష్య పరమాన్నాలు పెట్టలేనుగాని, యేదో మాకు కలిగినదానితో మేం తినేదే యింత అభిమానం కలిపిపెట్టడమే నేను చేయగలిగింది!'' శుష్కహాసం చేసి సూర్యం అన్నమాటలకి అవధానిగారు నొచ్చుకున్నారు.

‘‘అదేమిటి, సూర్యం! నేనేమైనా మొదటినించి రాజభోగాలకి అలవాటు పడ్డవాడినా నువ్విలా మాట్లాడితే నాకుచాలా కష్టంగా ఉంటుంది!''

ఆరాత్రికి సూర్యం యింట్లో భోంచేసి, అతనితో తనివితీరా కబుర్లు చెప్పి ఆలస్యంగా యిల్లుచేరారు అవధానిగారు.

‘‘ఏం మేష్టారూ, యివాళ యెక్కడికి వెళ్లారు? యింత ఆలస్యమైంది'' గుమ్మంలోనే పలకరించాడు కామేశం.

‘‘ఏంలేదు, త్రోవలో సూర్యం కనిపించి యింటికి తీసికెళ్లి,వదలకుండా భోజనంతినిపించాడు. అంచేత ఈ ఆలస్యం అయింది.''

కామేశం మొహంలో రంగులు మారాయి. 'సూర్యమా' మొత్తానికి ముద్దుల శిష్యుడింటికి వెళ్లారన్నమాట, విందుచేశాడా? ఏమంటాడు! కన్నీటిగాథయే కరువుపెట్టాడా?''

‘‘విందులు చేయడానికి అతనేమన్నా నీలా భాగ్యవంతుడా, పాపం చాల దీనంగాఉంది అతని పరిస్థితి. వినలేకపోయాను''

‘‘ఏమంటాడు ? నా గురించేమన్నా దుమ్మెత్తిపోశాడా?''

‘‘చూడు నాయనా, పేదవాడికోపం పెదవికి చేటన్నారు! ఆసంగతి అతనికి బాగా తెలుసు ఏమనగలడు? అందులోనూ నీమీద! నేనే భరించలేక పోతున్నాను, అతని స్థితిచూసి! అతను నాప్రియశిష్యుడని నువ్వే అంటున్నావు? అందరికీ తెలుసు ఆ సంగతి అందుకే, యీ రాత్రిబండికి నేను వెళ్లిపోదామనుకుంటున్నాను''

కామేశం మొహం వివర్ణమయింది. కొద్ది క్షణాలువుండి అదోలాగ నవ్వాడు.

‘‘అయితే సూర్యం కోసం, మీరు బాధపడ్డానికే నిశ్చయించుకున్నారన్నమాట !''

‘‘చూడు కామేశం! నువ్వు పెద్ద అధికారివి అందరూ నిన్ను ఆకాశానికి ఎత్తుతారు కాని నీ, నా సంబంధం వేరు. ఆచనువు పురస్కరించుకుని రెండు మాటలు చెప్పి వెళ్లిపోతాను అధికారం, ధనం యివాళ వుండి రేపుపోవచ్చు కాని మమత, అభిమానం అలా క్షణికాలు కావు. అందుకే సూర్యం కష్టాల్ని నేను చూడలేక పోతున్నాను. అందులోనూ, వాటికి నేను కారణం గావడం అసలు సహించలేను! అన్నిటా అదృష్టదేవత నిన్ను వరించింది. ఏదీ దక్కని నిర్భాగ్యుడు సూర్యం! అతన్నిచూసి జాలి పడడం మినహా ఏంచేయలేని అసమర్థుడిని! ఏకారణంతోచేసినా ఈ రెండునెలలు నన్ను ఎంతో ఆదరించావు, అందుకు నీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియదు. గురువుగా నన్ను గౌరవించగలిగితే ఒక్క చిన్న మాట. సూర్యాన్ని తోటి మనిషిగా గౌరవించు, సానుభూతి చూపు ......... వస్తా, నీకు, నీపిల్లలకి నా ఆశీస్సులు!', అంటూనే సంచి చేతపట్టుకుని బయటికి నడిచారు అవధానిగారు, ఎర్రబడిన మొహంతోచూస్తున్న కామేశాన్ని వదిలి.

